ఆకాశవాణి, హైదరాబాద్ విభాగం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 24.06.2025 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రపంచవ్యాప్తంగా మ్యూజియంలు ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయని , ప్రజలు చరిత్రను తెలుసుకోవడంలో మ్యూజియంలు అపారమైన జ్ఞానాన్ని అందిస్తాయని ప్రధానమంత్రి నరేంద్రమోది తెలిపారు.

2. మన దేశం చేపట్టిన ఆపరేషన్ సింధు కింద మషద్ నుండి మొత్తం 290 మంది భారతీయులు, ఒక శ్రీలంక జాతీయుడు ప్రత్యేక విమానంలో నిన్న సాయంత్రం న్యూఢిల్లీ చేరుకున్నారు.

3. వివిధ సవాళ్లు ఉన్నప్పటికి ఆంధ్రప్రదేశ్ 12.2 శాతం వృద్ధి రేటును సాధించిందని, దీర్ఘకాలిక స్వర్ణ ఆంధ్ర 2047 కు కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

4. ఇరాన్, ఇజ్రాయెల్ దేశాలు సంపూర్ణ కాల్పుల విరమణకు అంగీకరించాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.

**NT MODI - PM MUSEUM**

ప్రధానమంత్రి నరేంద్ర మో ది నిన్న న్యూఢిల్లీలోని తీన్ మూర్తి భవన్‌లో జరిగిన ప్రధానమంత్రి మ్యూజియం, లైబ్రరీ సొసైటీ 47వ వార్షిక సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహించారు. ప్రపంచవ్యాప్తంగా మ్యూజియంలు ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయని , ప్రజలు చరిత్రను తెలుసుకోవడంలో మ్యూజియంలు అపారమైన జ్ఞానాన్ని అందిస్తాయని ఈ సమావేశంలో

ప్రధానమంత్రి తెలిపారు. మ్యూజియంల పట్ల ప్రజలకు ఆసక్తిని కలిగించడానికి నిరంతరం కృషి చేయాలని అన్నారు. సందర్శకుల సంఖ్య , నాణ్యతా ప్రమాణాలు వంటి కీలక ప్రమాణాలను కలుపుకొని దేశంలోని అన్ని మ్యూజియంల సమగ్ర జాతీయ డేటాబేస్ అభివృద్ధి జరగాల ని ఆయన ప్రతిపాదించారు. రాబోయే 50వ వార్షికోత్సవాన్ని దృష్టిలో ఉంచుకుని , అత్యవసర పరిస్థితికి సంబంధించిన అన్ని చట్టపరమైన పత్రాలు , రికార్డులను సంకలనం చేసి , చరిత్ర అధ్యాయాన్ని కాపాడుకోవాలని కూడా నరేంద్రమోది సూచించారు.

NSD

**NT OPERATION SINDHU**

భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధు కింద మషద్ నుండి మొత్తం 290 మంది భారతీయులు, ఒక శ్రీలంక జాతీయుడు ప్రత్యేక విమానంలో నిన్న సాయంత్రం న్యూఢిల్లీ చేరుకున్నారు. దీనితో ఇప్పటివరకు 2003 మంది భారతీయ పౌరులను ఇరాన్ నుండి సురక్షితంగా తిరిగి స్వదేశం తీసుకువచ్చినట్లు విదేశాంగ శాఖ తెలియజేసింది. కాగా, ఆపరేషన్ సింధు కింద 161 మంది ప్రయాణికులతో కూడిన మొదటి బ్యాచ్ రేపు జోర్డాన్‌లోని అమ్మాన్ నుండి ఢిల్లీకి చేరుకుంటుంది. ఈ 161 మందిని ఇజ్రాయెల్ నుండి రోడ్డు మార్గంలో అమ్మాన్‌కు తరలించారు. ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య ఇటీవలి యుద్ధ పరిణామాల దృష్ట్యా, ఇజ్రాయెల్ నుండి తరలిపోవాలనుకునే భారతీయ పౌరులను ప్రభుత్వం స్వదేశానికి తీసుకువస్తోం ది. టెల్ అవీవ్‌లోని భారత రాయబార కార్యాలయం భారతీయుల ను తిరిగి పంపడానికి ఏర్పాట్లు చేస్తోంది. కాగా, అక్కడి భారతీయ పౌరులు టెల్ అవీవ్‌లోని భారత రాయబార కార్యాలయంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. సహాయం కోసం 24 గంటల పనిచేసే కంట్రోల్ రూమ్‌ను సంప్రదించవచ్చ ని సూచించారు . టెలిఫోన్ నంబర్లు +972 54-7520711, +972 54-3278392, ఇమెయిల్ చిరునామా cons1.telaviv@mea.gov.in.

NSD

**CHHATTISGARH-BSF**

కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తన రెండు రోజుల ఛత్తీస్‌గఢ్ పర్యటనలో భాగంగా నిన్న

రెండవ రోజు రాయ్‌పూర్‌లో సరిహద్దు భద్రతా దళం-బిఎస్ఎఫ్ సిబ్బందితో సంభాషించారు. అంతకుముందు, మావోయిస్టులు జరిపిన శక్తివంతమైన పేలుడులో అమరు డైన అదనపు పోలీసు సూపరింటెండెంట్ ఆకాష్ రావు గిరిపుంజే కుటుంబాన్ని కేంద్ర హోం మంత్రి పరామర్శించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయం అందించడానికి కట్టుబడి ఉందని అమిత్ షా స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి, రాష్ట్ర హోం మంత్రి విజయ్ శర్మ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

NSD

**NSA CHINA FM TALKS**

జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ నిన్న బీజింగ్‌లో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యితో సమావేశమై, దక్షిణాసియా ప్రాంతంలో మొత్తం శాంతి , సుస్థిరతను కాపాడుకోవడానికి ఉగ్రవాదాన్ని తుదముట్టించవలసిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో , భారత్-చైనా ద్వైపాక్షిక సంబంధాలలో తాజా పరిణామాలను ఇరుపక్షాలు సమీక్షించాయని , ద్వైపాక్షిక సంబంధాలను మరింతగా అభివృద్ధి చేయాల్సిన అవసరం , ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాలను పెంపొందించడం కూడా ఒక అంశంగా ఉందని విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలియజేసింది.

NSD

**AP-GOOD GOVERNANCE**

ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమరావతిలో 'సుపరిపాలనలో తొలి అడుగు ' అనే అంశంతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించింది. ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమాన్ని నిన్న ప్రారంభించారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు , ఎంపి డి. పురందేశ్వరి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల

అభివృద్ధి, అమరావతి రాజధాని పనులు , పోలవరం ప్రాజెక్టు పురోగతితో సహా గత సంవత్సరంలో సాధించిన ప్రధాన విజయాలను ముఖ్యమంత్రి సమీక్షించారు. వివిధ సవాళ్లు ఉన్నప్పటికీ రాష్ట్రం 12.2% వృద్ధి రేటును సాధించిందని , దీర్ఘకాలిక స్వర్ణ ఆంధ్ర విజన్ 2047కు ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబునాయుడు పునరుద్ఘాటించారు. కాగా, పరిపాలనా క్రమశిక్షణ పునరుద్ధరణ , మొదటి సంవత్సరంలో 4 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడుల సాధన గురించి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రముఖంగా వివరించారు. ఎంపీ డి. పురందేశ్వరి మాట్లాడుతూ... ఆయుష్మాన్ భారత్, అటల్ పెన్షన్ యోజన , జాతీయ జల, ఆరోగ్య కార్యక్రమాలు వంటి పథకాల పటిష్టమైన అమలుపై ప్రజా-కేంద్రీకృత పాలనపై NDA ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. పారదర్శక, జవాబుదారీ పరిపాలనను కొనసాగించడానికి ప్రజా ప్రతినిధులు, అధికారుల మధ్య గట్టి సమన్వయం ఉండడానికి , రాబోయే సంవత్సరానికి ప్రభుత్వ ప్రాధాన్యతలను వివరించడానికి ఈ సమావేశం ఒక వేదికగా కూడా దోహదపడింది.

NSD

**TRUMP - IRAN ISREAL CEASEFIRE**

ఇరాన్, ఇజ్రాయెల్ దేశాలు సంపూర్ణ కాల్పుల విరమణకు అంగీకరించాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు , ఇది రాబోయే కొద్ది సమయంలో అమలవుతుందని అన్నారు. ఖతార్‌లోని అమెరికా వైమానిక స్థావరంపై ఇరాన్ క్షిపణి దాడి జరిగిన కొద్దిసేపటికే ఈ ప్రకటన చేశారు. కాల్పుల విరమణ దశలవారీగా అమలు అవుతుందని ఆయన ట్రూత్ సామాజిక మాధ్యమంలో పేర్కొన్నారు. ఇరాన్ కాల్పుల విరమణను ప్రారంభిస్తుందని , తరువాత 12వ గంటలో ఇజ్రాయెల్ కూడా కాల్పుల విరమణను అమలు చేస్తుందని, 24వ గంటలో, 12 రోజుల యుద్ధానికి అధికారికం గా ముగింపు జరుగుతుందని, దీనిని ప్రపంచం అభినందిస్తుందని ట్రంప్ అన్నారు.

NSD

**UNIFIED PENSION SCHEME**

ఏకీకృత పెన్షన్ పథకం లో ఆప్షన్‌ను ఉపయోగించుకోవడానికి చివరి తేదీని ఈ సంవత్సరం సెప్టెంబర్ 30 వరకు పొడిగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అర్హత కలిగిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పదవీ విరమణ చేసినవారు ,ఇతరులకు ఈ కటాఫ్ తేదీ వర్తిస్తుంది. అర్హత కలిగిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం ఏకీకృత పెన్షన్ పథకాన్ని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈ సంవత్సరం జనవరిలో ప్రకటించింది. జాతీయ పెన్షన్ వ్యవస్థ నుండి ఏకీకృత పెన్షన్ వ్యవస్థకు మారడానికి ఈ నెల 30 వరకు అర్హత కలిగిన ప్రభుత్వ ఉద్యోగులకు మూడు నెలల వ్యవధి లభిస్తోంది. వివిధ వర్గాల నుండి వచ్చిన విజ్ఞప్తుల మేరకు, కటాఫ్ తేదీని పొడిగించాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

## TELANGANA – CABINET

తెలంగాణలో ఈ నెలాఖరులోపు కాళేశ్వరం ప్రాజెక్టు గురించి న పూర్తి వాస్తవాలను రిటైర్డ్ జడ్జి జస్టిస్ పి.సి. ఘోష్ నేతృత్వంలోని జ్యుడీషియల్ కమిషన్‌కు సమర్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. నిన్న హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకు న్నారు. గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు ఆమోదం తెలిపిన విధానంపై జ్యుడీషియల్ ప్యానెల్ అడిగిన ప్రశ్నలను కూడా సమావేశంలో చర్చించారు. కేబినెట్ సమావేశం తర్వాత రెవెన్యూ మంత్రి పి. శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... గోదావరి నీటి కేటాయింపులో రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటానికి ఏ మేరకు పనిచేయాలనే విషయంపై కూడా క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని తెలిపారు.

NSD

### TEST CRICKET- IND – ENG

బ్రిటన్ లోని లీడ్స్‌లో జరుగుతున్న ఆండర్సన్-టెండూల్కర్ క్రికెట్ ట్రోఫీ తొలి టెస్ట్ మ్యాచ్‌లో భారత్ ఇంగ్లాండ్ కు 371 పరుగుల విజయ లక్ష్యాన్ని నిర్దేశించింది. ఈ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఇంగ్లాండ్ జట్టు నిన్న రాత్రి 4వ రోజు ఆట ముగిసే సమయానికి వికెట్లేమీ కోల్పోకుండా 21 పరుగులు చేసింది. నిన్నటి రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లాండ్ జట్టు

గెలవడానికి ఇంకా 350 పరుగులు అవసరం కాగా, మ్యాచ్ గెలవాలంటే భారత్ మొత్తం 10 వికెట్లు పడగొట్టవలసి ఉంది. కాగా, భారత్ తన రెండవ ఇన్నింగ్స్ లో 364 పరుగులకు ఆలౌట్ అయింది.

NSD

**VP - GLOBAL ORDER**

సమకాలీన ప్రపంచ దృశ్యం ప్రస్తుతం ఆందోళనకరంగా ఉందని, భారతదేశం వంటి శాంతికాముక దేశాలు ఇంకా ఎక్కువగా ఆందోళన చెందుతున్నాయని ఉప రాష్ట్రపతి జగదీప్ ధంఖర్ అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ధంఖర్ మాట్లాడుతూ... సంస్కృతి, సంప్రదాయాల ప్రకారం భారతదేశం అందరికీ శాంతికాముక బోధనలు అందిస్తుందని, ప్రస్తుత ఈ బోధనలు సమకాలీన ప్రపంచంలో అవసరమని చెప్పారు.

NSD

**BAIG: MS NP-I 23.06.25**

## NT MODI - PM MUSEUM

Prime Minister Narendra Modi today chaired the 47th Annual General Meeting of the Prime Ministers Museum and Library Society at Teen Murti Bhawan in New Delhi.

During the meeting, the Prime Minister emphasised that museums hold immense significance across the world and possess the power to help people experience history. He underlined the need for continuous efforts to generate public interest in museums and enhance their prestige in society.

Mr Modi highlighted the importance of preserving and documenting the present in a systematic manner. He noted that by strengthening current systems and maintaining accurate records, future generations, especially researchers, will be better equipped to study and understand this period without difficulty.

He proposed the development of a comprehensive national database of all museums in the country, incorporating key metrics such as visitor footfall and quality standards. Mr Modi also introduced the idea of a 'Museum Map of India,' aimed at providing a unified cultural and informational landscape of museums across the nation.

The Prime Minister also called for fresh initiatives, including the formation of a committee comprising five individuals under the age of 35 from each state, to bring in new ideas and perspectives on museum development. He also suggested compiling all legal documents and records related to the Emergency period, in light of the upcoming 50th anniversary, to preserve that chapter of history.

Highlighting the significance of the Prime Ministers Museum, Mr Modi stated that justice has been done to the legacy of all of India's Prime Ministers, including the country's first, Jawaharlal Nehru.

The meeting was attended by Union Ministers Rajnath Singh, Nirmala Sitharaman, Ashwini Vaishnaw, Gajendra Singh Shekhawat, and Dharmendra Pradhan, among others.

The Pradhanmantri Sangrahalaya, inaugurated by Prime Minister Modi in 2022, honours the contributions of all Prime Ministers of India. It showcases how India's democracy has enabled leaders from every social and regional background to contribute to nation-building.

**<><>ADARSH/2233**

**BAIG: MS NP I 23.6.25**

**NT OPERATION SINDHU**

**A total of 290 Indian nationals and one Sri Lankan national who were evacuated from Mashhad arrived in New Delhi this evening on a special flight under Operation Sindhu.**

**The External Affairs Ministry informed that with this, 2003 Indian nationals have been brought back safely from Iran so far.**

**Meanwhile,** the first batch of 161 passengers will arrive in Delhi tomorrow from Amman, Jordan under Operation Sindhu. These 161 individuals were evacuated from Israel and moved to Amman by road.

In view of the recent developments between Israel and Iran, government is evacuating those Indian nationals from Israel who wish to leave. Their travel from Israel to India will be facilitated through the land borders and thereafter by air to India. The Embassy of India in Tel Aviv is making arrangements for the evacuation of Indians. All Indian nationals have been requested to register themselves with the Embassy of India in Tel Aviv. In case of any queries, they can contact the 24/7 Control Room established at Embassy of India in Tel Aviv. The telephone numbers are +972 54-7520711 and +972 54-3278392 and the email is

cons1.telaviv@mea.gov.in.

**<><>Suparna/2125 hrs**

**SANJIO::MEENU EP-I 23.06.2025**
**CHHATTISGARH-BSF**

Union Home and Cooperation Minister Amit Shah interacted with Border Security Force-BSF personnel in Raipur on the second day of his two-day visit to Chhattisgarh. Earlier, the Union Home Minister met the family of Additional Superintendent of Police Akash Rao Giripunje, martyred in the IED blast triggered by Maoists. He expressed deep condolences to the family and consoled them. He said that the government is committed to provide all possible assistance to the families of the martyrs. Chief Minister Vishnu Deo Sai and State Home Minister Vijay Sharma were also present on the occasion.

<>**VIKALP SHUKLA/CHHATTISGARH/MAIL/2009 HRS.**

**BAIG: MS NP I 23.6.25**

**NSA CHINA FM TALKS**

National Security Adviser Ajit Doval met with Chinese Foreign Affairs Minister Wang Yi in Beijing today and emphasized the need to counter terrorism in all its forms and manifestations to maintain overall peace and stability in the region. In a statement, the External Affairs Ministry informed that during the meeting, both sides reviewed recent developments in India-China bilateral relations and underscored the need to promote the overall development of the India-China bilateral relations, including by fostering greater people to people ties. Views were also exchanged on other bilateral, regional and global issues of mutual interest. NSA Doval noted that he looked forward to meeting with Mr. Wang Yi in India at a mutually convenient date for the 24th round of the Special Representative Talks.

NSA Doval is visiting China to attend the 20th Meeting of the SCO Security Council Secretaries.

**<><>Suparna/2215 hrs**

**BAIG:MS NP-I 23.06.2025**

**AP-GOOD GOVERNANCE**

Andhra Pradesh government has organised a high-level review conference titled 'Suparipalanalo Toli Adugu' (First Step Towards Good Governance) in Amaravati to mark the completion of one year of the NDA government in office.

Chief Minister N. Chandrababu Naidu today inaugurated the event, joined by Deputy Chief Minister Pawan Kalyan and BJP State President and MP D. Purandeswari.

The Chief Minister reviewed major achievements over the past year, including welfare schemes, infrastructure development, Amaravati capital works, and progress on the Polavaram project. He noted that the state achieved a 12.2% growth rate despite various challenges and reaffirmed the government's commitment to its long-term Swarna Andhra Vision 2047.

Deputy Chief Minister Pawan Kalyan highlighted the restoration of administrative discipline and the attraction of 4 lakh crore rupees in investments during the first year.

MP D. Purandeswari emphasized the NDA government's focus on people-centric governance, citing the impact of schemes such as Ayushman Bharat, Atal Pension Yojana, and national water and health initiatives.

The conference also served as a platform to outline the government's priorities for the coming year, with a strong focus on coordination between elected representatives and officials to ensure a transparent and accountable administration.

**<><><>SAI SISTLA/VIJAYAWADA/MAIL/2313 HRS**

**VISHNU MP-II 24.06.2025**

**TRUMP - IRAN ISREAL CEASEFIRE**

United States President Donald Trump has announced that Iran and Israel have agreed to a complete and total ceasefire, which will come into effect in the coming hours. The announcement was made last night, shortly after an Iranian missile attack on a US airbase in Qatar. In a statement on Truth Social, Trump said that the ceasefire would begin once both countries have wound down and completed their ongoing final missions. According to the statement, the ceasefire would be implemented in stages. He added that Iran will initiate the ceasefire, followed by Israel on the 12th hour and, upon the 24th hour, an official end to the 12 day war will be saluted by the World. The statement also noted that during

each side's ceasefire period, the opposing side is expected to remain peaceful and respectful.

**<><><> SUDHIR/NET/0442 HRS**

**SANJIO EP-I 23.06.2025**

**UNIFIED PENSION SCHEME**

The government has decided to extend the cut-off date for exercising the option for Unified Pension Scheme by three months till 30th September of this year. This cut-off date will apply for the eligible central government employees, retirees, and the legally wedded spouses of deceased retirees.

The Unified Pension Scheme for eligible Central Government employees was notified by the Ministry of Finance in January this year. As per the regulations eligible government employees were given a period of three months till 30th of this month to exercise their option under the scheme to migrate from National Pension System to Unified Pension System. According to the Ministry of Finance, the decision to extend the cut-off date has been taken in view of the representations received from various stakeholders to extend the date.

**<><>Bhupendra/2045 HRS**

**SANJIO EP-I 23.06.2025**

**VP - GLOBAL ORDER**

Vice-President Jagdeep Dhankhar today said that the contemporary global scenario is alarming and worrisome particularly for peace loving nations like India. Mr Dhankhar said this while addressing an event in New Delhi. During the event, the Vice-President said that empowered by its ancient philosophies, India has always envisioned a flat and communitarian world order that augers well for everyone. He highlighted that these philosophies have always been relevant and are the need of the hour in the current contemporary world. Mr Dhankar said that India has always delivered this message, and will never deviate from it.

**[ SB - <https://www.youtube.com/watch?v=98Pdmy8pyNk> ]**

The Vice-President also pointed out that India today faces existential challenges against its demographic and civilisation character which evokes concerns. He noted that India’s unique historical identity and pristine value

system has to be preserved. He warned that any delay may worsen the situation beyond retrieve.

**<><>ADARSH/2024**

**VISHNU:ABHISHEK MP-I 24.06.2025**

**TELANGANA - CABINET**

The Telangana State government has decided to present complete facts about the Kaleshwaram project to the judicial commission headed by retired judge Justice P.C. Ghose before the end of this month. The state Cabinet decided this in a meeting in Hyderabad yesterday. The meeting also discussed the questions raised by the judicial panel on the manner in which the previous government had given its approval to the project.

Briefing the media after the Cabinet meeting, Revenue Minister P Srinivas Reddy said the Cabinet has resolved to go to any extent to protect the interests of the State in Godavari water allocation.

**<><><> M S LAKSHMI/HYDERABAD/ MAIL 0612 HRS**

**VISHNU MP-II 24.06.2025**

**TEST CRICKET- IND - ENG**

In Test cricket, India have set a target of 371 runs before England in the first match of the Anderson-Tendulkar Trophy at Headingley, Leeds. Chasing the target, England were 21 without loss at stumps on Day 4, last night. They need 350 more runs on the final day, while India must take all 10 wickets to win the match, setting the stage for a thrilling finish.

Earlier, India were bowled out for 364 in their second innings, suffering a late collapse in the final session. The innings was highlighted by brilliant centuries from KL Rahul and Rishabh Pant. Rahul scored 137, while Pant made 118. For England, Josh Tongue and Brydon Carse took three wickets each. Pant also made history by becoming the first Asian wicketkeeper-batter to score two centuries in a single Test match, having also scored 134 in the first innings. In their first innings, England posted 465 in response to India’s 471 runs.

**<><><> NET/CB/0417 HRS**